

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
ఆదివారం 14, జనవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## 'ప్రజాపాలన'లో పాత్రికేయులు
# భాగస్వాములవ్వాలి

- పత్రికా వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలి
- 'ప్రజాదర్బార్' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి, కెరటం న్యూస్

పాత్రికేయులు 'ప్రజాపాలన'లో భాగస్వామ్యులై పత్రికా వ్యవస్థ ద్వారా సమాజాభివృద్ధికి పాటుపడాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఖమ్మం నగరంలోని శనివారం మంత్రి తన క్యాంపు కార్యాలయంలో "ప్రజాదర్బార్ తెలుగు దినపత్రిక" క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... గతంలో పత్రికా వ్యవస్థకు నేటి వార్త ప్రపంచానికి గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని తెలిపారు. నాడు ఇంటికి వచ్చే పత్రిక ద్వారానే దైనందని సమాచారాన్ని తెలుసుకునే వారమని, నేడు అలాంటి పరిస్థితి లేకుండా పోయిందన్నారు. యావత్ ప్రపంచం గ్రామంగా మారిపోయిన ఈ రోజుల్లో.. చేతిలో ఇమిడి ఉన్న సెల్ ఫోన్ ద్వారా అనేక కబుర్లను నిమిషాల వ్యాధిలోని తెలుసుకోగలుగుతున్నామని గుర్తు చేశారు. ఈ క్రమంలో పత్రికా వ్యవస్థలోను సమూలమైన మార్పులు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పత్రికలు తెరచి చూసే సమయం లేని ఈ రోజుల్లో డిజిటల్ వ్యవస్థ అవసరం ఉందని ఈ దిశగా పత్రికారంగం అడుగులు వేయాలన్నారు. మిగతా 2లో..



## మనుమరాలితో మంత్రి శీనన్న మధుర క్షణాలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

**మొన్నటి వరకు** ఎన్నికలు, వాటిలో గెలవడం.. ఆపై మంత్రి కావడం... నిత్యం జనాల రద్దీతో బిజీబిజీగా ఉన్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కాస్త ఆటవిడుపు తీసుకున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి దుబాయ్ మిగతా 2లో..



## ప్రతి శుక్రవారం అయోధ్యకు ప్రత్యేక రైలు

హైదరాబాద్, కెరటం న్యూస్

రామమందిర్ దర్శనానికి వెళ్తున్న ప్రయాణికుల కోసం హైదరాబాద్ నుంచి అయో ధ్యకు ప్రతి శుక్రవారం రైలు సదుపాయం కల్పించారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీరామ మందిర ప్రారంభోత్సవం జరుగనున్న నేపథ్యంలో యశ్వంత్‌పూర్–గోరఖ్‌పూర్ మిగతా 2లో..

## కూలిన గ్రంథాయలం
# పరిశీలన

- కూలిన గ్రంథాలయాన్ని పరిశీలించిన సిపిఎం
- గత ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ దుస్థితి
- 3 ఏండ్ల క్రితమే శిథిలావస్థలో ఉందని తేల్చిన అధికారులు
- జాగ్రత్తలు పాటించక మట్టిపాల్కైన అనేక చారిత్రక పుస్తకాలు
- సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్



ఖమ్మం, కెరటం న్యూస్

శుక్రవారం రాత్రి కూలిపోయిన జిల్లా గ్రంథాలయ భవనాన్ని సిపిఎం జిల్లా నాయకత్వం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా జిల్లా గ్రంథాలయానికి ఈ దుస్థితి వచ్చిందని విమర్శించారు. గత 3 ఏండ్ల క్రితం ఈ గ్రంథాలయం భవనాన్ని పరిశీలించి కూలిపోతుందని అధికారులు తేల్చారని పేర్కొన్నారు. అయినా జాగ్రత్తలు తీసుకోకుండా కనీసం విలువైన పుస్తకాలను భద్రపర్చకుండా గ్రంథాలయ కమిటి అధికారులు నిర్లక్ష్యం వహించారన్నారు. ఈ ప్రమాదం సెలవు రోజు మిగతా 2లో..



# 'ప్రజాపాలన'లో పాత్రికేయులు భాగస్వాములవ్వాలి

(మొదటిపేజీ తరువాయి..)

టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలను అధికారులు పాలకుల దృష్టికి తీసుకురావడంలో పత్రికలు ఎంతో కాలంగా చాలా కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. సమాజంలో నిరంతరాయంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. అనంతరం 'ప్రజాదర్బార్' దినపత్రిక ఖమ్మం జిల్లా బ్యూరో దరిపల్లి ప్రసాద్, స్టాఫ్ రిపోర్టర్ కొరకొప్పుల రాంబాబు, క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, టీఎస్ చక్రవర్తి, జాతీయ కార్యవర్గ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, టెంజూ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, జిల్లా నాయకులు అడపాల నాగేందర్, రామిశెట్టి విజేత, కాపర్తి నరేంద్ర, మహిళా ప్రతినిధి వంగూరి ఈశ్వరి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, టౌన్ ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరావు, బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా టౌన్ అధ్యక్షులు యలమంద జగదీష్, సాయి కుమార్, సాయి కార్తీక్, ఉత్కంఠం శ్రీను, మంద మోహన్, ముత్యాల కోటేశ్వరావు, పొన్నెబోయిన పానకాలరావు, ఉపేందర్, పప్పుల వేణుగోపాల్, జీవన్ రెడ్డి, ఆర్.కె, వెంకట్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, జక్కుల వెంకటరమణ, నరేష్, వెంకటేష్, మురళి, నల్లమోతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కూలిన గ్రంథాయలం పరిశీలన

(మొదటిపేజీ తరువాయి..)

జరగటం వలన పెను ప్రమాదం తప్పిందని లేకుంటే ఉద్యోగులు, రీడర్స్‌కు ప్రాణాపాయం జరిగి ఉండేదని అన్నారు. అనేక విలువైన పుస్తకాలు నేలమట్టమైనాయని పేర్కొన్నారు. ఈ నష్టానికి ప్రభుత్వం, అధికారులు బాధ్యత వహించాలని, జిల్లా ప్రజలకు అందుబాటులోకి తక్షణమే నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేశారు. సందర్శించిన వారిలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, చింతలచెర్వు కోటేశ్వరరావు, భూక్యా వీరభద్రం, జిల్లా నాయకులు మాదినేని రమేష్, తుశాకుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిధులు మంజూరు చేయండి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఖమ్మం కార్పొరేషన్ వెల్లిన గ్రామ పంచాయతీ డివిజన్ ల అభివృద్ధికి మరియు రంగనాథపాలెం మండలం అభివృద్ధికి ప్రత్యేక విజన్ తో ముందుకు వెళ్దాం అని హామీ ఇచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, 3వ డివిజన్ పరిధిలోని వివిధ రోడ్లు, డ్రైనేజీ %ౌ% మిషన్ భగీరథ మరియు వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్ గారి విజ్ఞప్తి మేరకు ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ్ గారిని 1.22 %ఛితీ% (ఒక కోటి 22 లక్షలు) మంజూరు చేయవలసిందిగా ఆదేశించడమైనది. గత పాలకుల రాజకీయ కక్షాలతో ఏమాత్రం అభివృద్ధికి నోచుకోని విలిన గ్రామపంచాయతీల డివిజన్ లను అభివృద్ధికి చిరునామాగా నిలిపే విధంగా నిధులు అందించి, విలీన గ్రామపంచాయతీ ప్రతి డివిజన్ ను అభివృద్ధి పరుస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు తెలిపారు.

**మంత్రి తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ మలిదు జగన్..**



గత పాలకుల హయంలో విలీన గ్రామపంచాయతీ డివిజన్ లు అభివృద్ధికి నోచుకోలేదని, ఖమ్మం కార్పొరేషన్ లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన తనపై రాజకీయ కక్షతో తన 3వ డివిజన్ కు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ మాత్రం నిధులు కేటాయించలేదని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్షసాధింపు చేస్తూ డివిజన్ అభివృద్ధికి ఏమాత్రం సహకరించలేదని గుర్తు గుర్తు చేసుకుని తన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తుమ్మల నాగేశ్వరరావు గెలిస్తేనే తన 3వ డివిజన్, ఖమ్మం రఘునాథపాలెం మండలం అభివృద్ధి చెందుతుందని డివిజన్ ప్రజలకు, రఘునాథపాలెం మండలం ప్రజలకు ఇన్చార్జిగా తాను హామీ ఇచ్చానని తను పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారికి 3వ డివిజన్ ప్రజలు, రఘునాథ్ పాలెం మండలం ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ మెజార్టీతో గెలిపించుకున్నారని తమ ఆశలకు అనుకూలంగానే స్పందిస్తూ తన విజ్ఞప్తి మేరకు 3వ డివిజన్ సమస్యలపై స్పందిస్తూ తక్షణమే నిధులు మంజూరు చేయవలసిందిగా ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి డివిజన్ ప్రజల తరఫున, తన తరఫున కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ మలిద్జగన్ఈ. కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం అయోధ్యకు ప్రత్యేక రైలు

(మొదటిపేజీ తరువాయి..)

(నెంబర్ 15024) ఎక్స్‌ప్రెస్ రైలు ప్రతి గురువారం రాత్రి 11.40 గంటలకు యశ్వంత్ పూర్‌లో బయలుదేరి శు క్ర వారం ఉదయం 10.40 గంటలకు కాచిగూడ రైల్వేస్టేషన్ చేరుతుంది. 10.50 గంటలకు కాచి గూడలో బయలుదేరి కాజీపేట, బలార్షా, నాగా పూర్, ఇటార్సీ, భోపాల్, ఝాన్సీ, కాన్పూర్, లక్నో మీదుగా శనివారం సాయం త్రం 4.25 గంటలకు అయో ధ్య ధామ్ రైల్వే స్టేషన్ చేరు కుంటుంది. అక్కడి నుంచి గోరఖ్‌పూర్ వెళు తుందని రైల్వే అధికారులు తెలిపారు.

## మధిర, ఎర్రుపాలెం మండలాల్లో పలు దుకాణాల్లో
# ఫారెస్ట్ అధికారులు తనిఖీలు

- నైలాన్, సింథటిక్ మాంజాపై ఎన్‌జీటీ పూర్తిగా నిషేధం విధించడంతో తనిఖీలు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

పక్షులు, జంతువులు, మానవుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొంటూ..సింథటిక్ మాంజా లేదా నైలాన్ దారాలు మరియు గాలిపటాలు ఎగురవేయడానికి ఉపయోగించే అన్ని ఇతర సింథటిక్ దారాలను "తయారీ, అమ్మకం, నిల్వ, కొను గోలు మరియు వినియో గం" నిషేధించాలని ఎన్ జీటీ చైర్‌పర్సన్ జస్టి స్ స్వతంతర్ కుమార్ నేతృత్వంలోని ధర్మాస నం అన్ని రాష్ట్ర ప్రభు త్వాలను ఆదేశించిన విషయం విధితమే.



# ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు

## కాంగ్రెస్ జిల్లా నాయకులు మహమ్మద్ జావిద్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలందరికీ, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, ముఖ్య నాయకులకు మరియు కార్యకర్తల కు వారి కుటుంబ సభ్యులకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మహమ్మద్ జావిద్ గారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలంతా సంక్రాంతి పండుగను సిరిసంపదలతో కనువిందుగా, కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని వారు అకాంక్షించారు.



# మనుమరాలితో మంత్రి శీనన్న మధుర క్షణాలు

(మొదటిపేజీ తరువాయి..)

సందర్శనకు వెళ్లిన ఆయన ఇదిగో ఇలా మనమరాలు మైరారెడ్డి తో మధుర క్షణాలను ఆస్వాదిస్తున్నారు. దాదాపు నాలుగేళ్ల క్రితం వివాహమైన తన కుమారుడు హర్షారెడ్డి సోమారెడ్డి దంపతులు ఆరు నెలల క్రితం ఓ చిన్నారికి జన్మనిచ్చా రు. ఆ పాపతో దుబాయ్ బీచ్ లో తాత చేస్తున్న ఎంజాయ్ మెంట్ తాలూకు దృశ్యాన్ని ఇక్కడ చూడవచ్చు.





## శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో

# సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

- ముఖ్య అతిథులు శ్రీ బాలాజీ ఎస్టేట్స్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి, రెజోనెన్స్ విద్యాసంస్థలు డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

ఖమ్మం నగరంలో శ్రీనగర్ కాలనీ రోడ్ నెంబర్ 6 నందు శ్రీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథులు శ్రీ బాలాజీ ఎస్టేట్స్, కన్స్ట్రక్షన్స్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వత్సవాయి రవి, రెజోనెన్స్ విద్యాసంస్థలు డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు లు పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ, ధ్వితీయ, తృతీయ బహుమతులు మరియు పాల్గొన్న ప్రతి ఒక్క మహిళలకు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పి.మల్లయ్య, అధ్యక్షులు పి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, స్వరూప రాణి, ఆనంద రెడ్డి, నాగిరెడ్డి, రామకృష్ణ, కృష్ణకుమారి, కృష్ణప్రియ, విజయలక్ష్మి మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మన ఆయిధం..



- డిగ్రీ పూర్తి అయిన వారు పట్టభద్రుల ఓటుకు నమోదు చేసుకోవాలి
- డా.కోట రాంబాబు

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

డిగ్రీ పూర్తి అయిన వారు అందరూ కూడా పట్టభద్రుల ఓటుకు నమోదు చేసుకోవాలి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు సూచించారు. ఓటు హక్కు మన ఆయుధం కాబట్టి ఆ ఓటు ను ప్రతి ఒక్క పట్టభద్రులు వినియోగించుకోవా లని కోరారు. త్వరలో నల్గొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పట్టభద్రుల ఎన్నికలు ఉండగా ఎన్నికల సంఘం నిభంధనలు ప్రకారం గతంలో ఓటు హక్కు కల్గి ఉన్న వారు కూడా మళ్ళీ కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని దానికి చివరి తేదీ 06-02-2024 కాబట్టి పట్టభద్రులు అందరూ గమనించాలని అన్నారు.

# మధిరలో ముగ్గుల పోటీలు

మధిర, కెరటం న్యూస్

స్థానిక శ్రీనిధి జూనియర్ కళాశాల నందు సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా నిర్వ హించారు. ప్రకృతితో ముడిపడి ఉన్న ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థినిలు వివి ధ రకాల కళలను ప్రదర్శించారు రంగవల్లుల పోటిలను డాన్స్ పోటిలు నిర్వహించారు ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ వై అనిల్ కుమార్ నెహ్రూ మరియూ ప్రిన్సిపాల్ టి రమేష్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్ శ్యామ్ ప్రసాద్ అధ్యాపకులు మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.



# పే బ్యాక్ సొసైటీ, జంగం ఫ్యామిలీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మం నగరంలోని రిషి గ్లోబల్ స్టడీ హాల్ నందు పే బ్యాక్ సొసైటీ వ్యవస్థాపకులు జంగం లక్ష్మణ రావు , సి హెచ్ కనకయ్య , జమ్మి జైపాల్ , నాగులపాటి శంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ జంగం సంజీవరావు , డా.వేము గంగరాజు , డి.ఈ.చింతమాల. నాగేశ్వరరావు , శాన్వి హాస్పిటల్ డా.శివకృష్ణ , దుర్గా విరించి హాస్పిటల్ డా.కిరణ్ కుమార్ హాజరై "పే బ్యాక్ సొసైటీ" మరియు "జంగం ఫ్యామిలీ" క్యాలెండర్ ను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పే బ్యాక్ సొసైటీ – జంగం ఫ్యామిలీ ఆధ్వర్యంలో పేద విద్యార్థుల విద్య కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయం అని ముఖ్యంగా విద్యతోనే సామాజిక సమాజ అభివృద్ధి సాధ్యమని ఆదిశగానే జ్యోతిబా పూలే , డా.బి ఆర్ అంబేద్కర్ లు సామాజిక అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు . ఈ దేశాన్ని మార్చాలంటే శక్తివంతమైన ఆయుధం చదువు ఒక్కటే అంటూ తద్వారా ఈ దేశ రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించారని పేర్కొన్నారు . అదే కోణంలో పే బ్యాక్ టూ సొసైటీ – జంగం ఫ్యామిలీ సభ్యులు కృషి చేయాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు కర్లపూడి నవీన్ , జంగం. జయకర్ , బి.మోహన్ , జి.సాయిబాబు , నిమ్మతోట రవీందర్ , రెంటాల భరత్ , కందుల.విజయ్ , తోటమళ్ల.రామకృష్ణ , మిల్కిరాజ్ , రవి , కనకరాజు , జంగం.రాజు , రాంచంద్రయ్య అలాగే జర్నలిస్ట్ లు పప్పుల.వేణుగోపాల్ ,పాగా. యోన , రాంబాబు , వరికుటి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన మధిర ప్రముఖులు

మధిర, కెరటం న్యూస్

మధిర పట్టణంలో మండపేట ఎంపీడీవోగా పనిచేస్తూ ఇటీవల గుండెపోటుతో చనిపోయిన కర్నాటి శ్రీధర్ దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం మండలంలో నాగవరప్పాడు నివాసి భీమనబోయిన వెంకటనర్సయ్య తండ్రి భీమనబోయిన పెద్ద నారాయణ గారి దశదిన ఖర్మ కి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ రంగా హనుమంతరావు, మాజీ శివాలయం చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చిరామయ్య మండల నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ, పతేపరపు సంగయ్య నాగవరప్పాడు మాజీ సర్పంచ్, ప్రముఖ న్యాయవాది చావలి రామరాజు, ఎర్రగుంట రమేష్, తన్నీరు రామకృష్ణ, మాగం ప్రసాద్ బాణావత్ రమణ నాయక్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



# ఎంపీ వద్దిరాజు సంక్రాంతి శుభాకాంక్షలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్



సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు అభిలషించారు.పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాల పైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు,యువతకు ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.

# సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లి, కెరటం న్యూస్



ప్రజలందరికి సండ్ర వెంకట వీరయ్య గారు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి అంటే పాడి పంటలతో రైతన్న సంతోషంగా ఉండే సమయమని అన్నారు. ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావాలని కోరుకుంటున్నన్నాని తెలిపారు. భోగి , సంక్రాంతి, కనుమ పండుగలను సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబించించేలా కుటుంబ సమేతంగా సంబురంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలుపుతూ ప్రతి ఒక్కరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# జిల్లా ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి ఇంట్లో భోగ భాగ్యాలు వెల్లి విరియాలని, సిరి సంపదలు, సుఖసంతోషాలు,అష్ట ఐశ్వర్యాలు కలగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఆకాంక్ష లు నేరవేరుతాయని అన్నారు.



# దేశంలోనే అతిపెద్ద విప్లవ పార్టీగా ఆవిర్భవిస్తున్న ప్రజాపంథా..

తిరుమలాయపాలెం, జనవరి 13, కెరటం న్యూస్

ఈ దేశంలో సమ సమాజం, నూతన ప్రజాస్వామిక, సోషలిస్టు రాజ్యం కావాలని ఆశయంతో పనిచేస్తున్న సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా దేశంలోనే అతిపెద్ద విప్లవ పార్టీగా ఆవిర్భావం కాబోతున్న తరుణంలో సిపిఐ (ఎంఎల్) ఆర్ఐ, పీసీసీ, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా 3 విప్లవ పార్టీల వీలీన మహాసభలు ఖమ్మం లో మార్చి మూడో తారీకున జరపతలపెట్టే భారీ బహిరంగ సభ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామం తెలంగాణ సాయుధ రైతంగ పోరాట యోధుడు రాయల వెంకటనారాయణ గారి భవనంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో జనరల్ బాడీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ కామకోటి నాగేశ్వరరావు, కామ్రేడ్ రేపాకల శివలింగం ముఖ్యఅతిథిలో పాల్గొని వారు మాట్లాడుతూ మతోన్మాదానికి, పాసిజానికి ,నిరంకుశత్వానికి, అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజాపంథా పార్టీ అని లౌకిక ప్రజాస్వామిక, హక్కులకై, పౌర హక్కులకై గొంతు విప్పుతున్న పార్టీ సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా న్ని, కార్మికులు వ్యవసాయ కార్మికుల రైతుల ప్రజల దైనా దిన సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ భూమి సమస్యలపై ,నిరుద్యోగ సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై, ఆదివాసి, దళిత, వెనుకబడిన, మైనారిటీ వర్గాలపై జరిగే దోపిడీ, అణచివేతకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాపంథా పార్టీ అని. మహిళలు యువకులు, విద్యార్థులు ఇతర అన్ని వర్గాల




సెక్షన్ల ప్రజల పోరాటాలలో భాగస్వామ్య పనిచేస్తున్న పార్టీ సిపిఐ(ఎంఎల్ ) ప్రజాపంథా పార్టీ అని వారన్నారు.

ప్రజాస్వామిక హక్కులపై జరిగే పోరాటాల దృఢంగా నిలబడి పోరాడిందని అంతర్జాతీయంగా జరిగే దురాక్రమణాలను దారుణాలను నిరసిస్తూ పోరాడిందని. వర్తమాన భారత విప్లవోద్యమం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొన్నదని సరైన ప్రజాపంథా రూపుదిద్దుకోవటానికి మారిన పరిస్థితులను సరిగా అంతేనా వేసుకోవాలని. అభివృద్ధి చెందుతున్న దేశం పెట్టుబడుదారి విధానం అధిగమించడానికి కమ్యూనిస్టులోద్యమం సైతం మార్పులు చేసుకోవాల్సి ఉన్నదని ఆ కృషి కొనసాగింపులో భాగంగానే ఈ మూడు విప్లవ పార్టీల ఐక్యత దేశంలో బలమైన విప్లవ కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పూనుకున్నదని. మార్చి 3 2024న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభను ప్రతినిధుల సభలను జయప్రదం చేయాలని కమ్మ కోమటి నాగేశ్వరరావు, రేపాకుల శివలింగం అన్నారు. 14 రాష్ట్రాలలో వివిధ స్థాయిలో పని చేస్తున్న నాయకులు కార్యకర్తలు ఈ మహాసభలకు వీలైన మహాసభలకు హాజరవుతున్నారని ఆర్థిక సహకారం సహకారాలు అందించి భారీగా తరలి వచ్చి మహా బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు పిలుపు ఇచ్చారు. ఈ సభల విజయవంతానికి మీ వంతు ఆర్థిక సహకారం అందించాలని ప్రతి సాధారణ ప్రజల నుంచి కార్మిక, రైతు, ఉద్యోగ ,వ్యాపారస్తులు తమ శక్తి మేరకు ఆర్థిక తోడ్పాటు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా పాలేరు డివిజన్ నాయకులు తిమ్మిడి హనుమంతరావు. పులుగుజ్జు వెంకటస్వామి. %%.నవిన్ బానోత్ శంకర్. పి ఓ డబ్ల్యు పాలేరు డివిజన్ కార్యదర్శి గోకనపల్లి సరోజిని. తాత హనుమంతరావు. చామకూరి మలుసూరు. పరమేష్. నాయని రవి. పరికపల్లి సురేష్. జక్కుల హరీష్. తాత శేఖర్ . నూకల వీరబాబు. తదితరులు ఉన్నారు.

# వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ సంక్రాంతి శుభాకాంక్షలు

వైరా, కెరటం న్యూస్

సంక్రాంతి పండుగ సందర్భంగా వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.భోగి, సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ విదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ ఒక ప్రకటనలో శుభాకాంక్షలు చెప్పారు.ఈ పండుగలను కుటుంబ సభ్యులు, బంధు మిత్రులతో కలిసి ప్రశాంతంగా, ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.అందరికి అష్టైశ్వర్యాలు సిద్ధించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని మాలోతు రాందాస్ నాయక్ అభిలషించారు. పతంగులు ఎగరేసేవాళ్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,రోడ్లపై పరుగెత్తవద్దని,ఒక భవనంపై నుంచి వేరే భవనాలపైకి గంతులేయడం, విద్యుత్ తీగలు,స్థంభాలకు దూరంగా ఉండాలని చిన్నారులు, యువతకు మాలోతు రాందాస్ నాయక్ హితవు పలికారు.





# సునితాదేవికి మంత్రి తుమ్మల నివాళులు

తిరుమలాయపాలెం, కెరటం న్యూస్

శనివారం మధ్యాహ్నం తిరుమలాయపాలెం మండలం, బచ్చోడు గ్రామంలో ఇటీవల మరణించిన ప్రముఖ న్యాయవాది,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామసహాయం అరవింద్ రెడ్డి మాతృమూర్తి రామ సహాయం సునీతా దేవి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత, మార్కెటింగ్ శాఖా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సాధు రమేష్ రెడ్డి,జొన్నలగడ్డ రవికుమార్,నల్లమల ఆనంద్,మద్దినేని మధు, విక్రమ్ రెడ్డి,నితీశ్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన తుంబూరు దయాకర్ రెడ్డి



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

సంక్రాంతి పర్వదినాన్ని పరస్కరించుకుని ఖమ్మం రూరల్ ఎం.వి. పాలెం లో, ఖమ్మం నగరంలోని బస్ డిపో రోడ్, వేణుగోపాల్ నగరంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న మహిళలు సంక్రాంతి పండుగ విశిష్ట తెలిసేలా తమ ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు.ఆయా ప్రాంతాల్లో అత్యుత్తమ ముగ్గులు వేసిన మహిళలను ఎంపిక చేసి ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సొలేషన్ బహుమతులు అందజేశారు. ఈ బహుమతులను మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అందచేశారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ అభినందనలతో పాటు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**క్రికెట్ కిట్ల అందజేత..:** పీ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఉచితంగా క్రికెట్ కిట్ లను అందచేశారు. భవిష్యత్తులోనూ పీ ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవ కార్యక్రమాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

# సంక్రాంతి పండుగ ప్రారంభ తేదీ..

మధిర, కెరటం న్యూస్

ప్రారంభమయింది.అంతకుముందు 1935 నుండి 2007 వరకు జనవరి 14నే పండుగ. ఇదో 72 ఏళ్ల సమయం. ప్రతీ 72 సంవత్సరాలకు ఒకసారి పండుగ ఒకరోజు తర్వాతకు మారుతుంది.1935 నుండి 2007 వరకు జనవరి 14న, 2008 నుండి 2080 వరకు జనవరి 15న,2081 నుండి 2153 వరకు జనవరి 16న సంక్రాంతి పండుగ) వస్తుంది.ఎందుకిలా అంటే, సాధారణం గా, సూర్యుడు ధనూరాశి నుండి మకరరాశిలోకి ప్రవేశించిన నాడే మకర సంక్రాంతి జరుపుకోవడం ఆనవాయితీ. ఈ రోజు నుండి మిధునరాశి లోకి ప్రవేశించే దాకా 'ఉత్తరాయణ పుణ్య కాలం' గా వ్యవహరిస్తారు. ఇక, సూర్యుడు ప్రతీ సంవత్సరం మకర సంక్రమణం చేసినప్పుడు 20 నిమిషాలు ఆలస్యం అవుతోంది. స్థూలగణన ఆధారంగా ఇది మూడు సంవత్సరాలకు ఒక గంట, 72 ఏళ్లకు ఒక రోజుగా మారుతోంది.ఈ లెక్కన, ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం, 72 ఏళ్లకొకసారి సంక్రాంతి తర్వాతి రోజుకు మారుతుంది. జనవరి 16న సంక్రాంతి రావడం ఎలాగూ మనం చూసే అవకాశం లేదు.






భోగి మంటలు కాంతులీనగా..
కొత్తపంటలు ఇళ్లకు చేరగా..
రంగవల్లులు అలంకరించగా..
సరదాల సంక్రాంతికి
స్వాగతం పలుకుదాం..
మీకు, మీ కుటుంబ సభ్యులకు
భోగి పండుగ శుభాకాంక్షలు..



(భోగి పండుగను కుటుంబ సభ్యులతో జరుపుకుంటున్న తెలంగాణలో ప్రముఖ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డా.సునీల్ కుమార్ జంగాల ఫ్యామిలీ)

కెరటం న్యూస్, ఖమ్మం

# ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

■ తుమ్మల యుగంధర్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ఖమ్మం నియోజకవర్గం ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ ఖమ్మం నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలనీ ఆ భగవంతుడు ఎల్లవేళలా కాపాడాలని మనసారా కోరుకుంటూ ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కీళ్ల వ్యాధి బాధితుడికి ఎల్వోసి అందజేసిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, కెరటం న్యూస్

కీళ్ల వ్యాధి కారణంగా తొంటి ఎముకల ఆపరేషన్ కోసం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న బాధితుడికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర శనివారం ఖమ్మంలో ఎల్వోసి లేఖను అందజేశారు. నగర శివారు ధంసలాపురం కొత్త కాలనీకి చెందిన రవీంద్ర బాబు ఆర్థరైటిస్ వ్యాధి కారణంగా తొంటి ఎముకలు దెబ్బతిని సక్రమంగా నడవలేని, కూర్చోలేని స్థితికి వచ్చాడు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి వైద్యులు బాధితుడికి పరీక్షలు నిర్వహించి.. ఆపరేషన్ అవసరమని సూచించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రవీంద్ర బాబు ఎంపీ రవిచంద్ర ను ఆశ్రయించగా.. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎల్ ఓసి కొరకు లేఖ రాశారు. ఆయన సిఫారసు మేరకు ప్రభుత్వం రూ. 1 లక్ష మంజూరు చేస్తూ.. ఎల్వోసి జారీ చేసింది. ఈ మేరకు ఆ లేఖను ఎంపీ రవిచంద్ర బాధితుడికి అందజేశారు.

# కోడి పందాలు పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

■ చింతకాని ఎస్ఐ రాజేందర్

చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడిపందాలు పేకాట లాంటి నిర్వహిస్తే చట్టప రమైన చర్యలు తీసుకుం టామని చింతకాని ఎస్సై రాజేందర్ హెచ్చరిం చారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా మీ మీ ప్రాంతాలలో లేదా పొలాలలో రహస్య ప్రదేశంలలో పేకాటలు కోడిపందాలు నిర్వహించినట్లయితే గ్రామ ప్రజలు సమచారని అందించాలని ప్రజలను కోరారు.. పండగ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన ఆభరణాలు జాగ్రత్త పరుచుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక ఉంచినట్లు ఆయన తెలిపారు.. సంక్రాంతి పండగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి శాంతి భద్రత సమస్య లు తలెత్తకుండా నిర్వహించుకోవాలని కోరారు.అలాగే పిల్లలు పతంగులు ఎగరవేసిన సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.. అనుమతి లేకుండా రాత్రి 10:00 నుండి లౌడ్ స్పీకర్స్ ఉపయోగించరాదని ప్రజలకు సూచించారు... ముందుగా చింతకాని మండలం ప్రజలందరికీ సంక్రాంతి ఎస్సై రాజేందర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కోడి పందాలు పేకాట నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు

■ బోనకల్ ఎస్ఐ సాయికుమార్

మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా కోడిపందాలు పేకాట లాంటి నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బోనాకల్ ఎస్సై సాయి కుమార్ హెచ్చరించారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా మీ మీ ప్రాంతాలలో లేదా పొలాలలో రహస్య ప్రదేశంలలో పేకాటలు కోడిపందాలు నిర్వహించినట్లయితే గ్రామ ప్రజలు సమచారని అందించాలని ప్రజలను కోరారు.. పండగ సందర్భంగా దూర ప్రాంతాలకు వెళ్లేవారు విలువైన ఆభరణాలు జాగ్రత్త పరుచుకొని వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.. ఈ నెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు గ్రామాల్లో ప్రత్యేక ఉంచినట్లు ఆయన తెలిపారు.. సంక్రాంతి పండగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో ఎలాంటి శాంతి భద్రత సమస్య లు తలెత్తకుండా నిర్వహించుకోవాలని కోరారు.అలాగే పిల్లలు పతంగులు ఎగరవేసిన సమయంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.. అనుమతి లేకుండా రాత్రి 10:00 నుండి లౌడ్ స్పీకర్స్ ఉపయోగించరాదని ప్రజలకు సూచించారు... ముందుగా బోనకల్ మండలం ప్రజలందరికీ సంక్రాంతి ఎస్సై సాయి కుమార్ శుభాకాంక్షలు తెలియజేశారు.